సామాజిక ప్రభం'జనం'


సమావేశంలో పాల్గొన్న తటస్థులు


మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

- వైఎస్సార్‌సీపీ బస్సు యాత్రకు భారీగా తరలి వచ్చిన జనం
- మైదుకూరులో సామాజిక సాధికార యాత్ర విజయవంతం
- జై జగన్ నినాదాలతో హోరెత్తించిన నేతలు, ప్రజలు
- ప్రభుత్వం చేసిన మేలును వివరించిన ప్రజాప్రతినిధులు

మైదుకూరు : మైదుకూరులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర జన ప్రభంజనంతో హోరెత్తింది. ఎటు చూసినా ప్రజలు, కార్యకర్తలతో మైదుకూరు కిక్కిరిసింది. ప్రజా ప్రతినిధులు, సామన్య కార్యకర్తలు, ప్రజలు జై జగన్ అంటూ నినదించిన సామాజిక చైతన్యానికి సోమవారం మైదుకూరు వేదికగా మారింది. ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన ప్రజా ప్రతినిధులు, మేధావులు, తటస్థులు, పలు సంఘాల నాయకులు సీఎం వైఎస్ జగన్ మోహన్ వల్లే సామాజిక సాధికారత సాధ్యమైందని పేర్కొన్నారు. ఓట్ల కోసం హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేసిన చంద్రబాబును నమ్మొద్దని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర సోమవారం మైదుకూరులో విజయవంతమైంది. మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కేఎస్‌సీ కన్వెన్షన్‌లో తటస్థులు, మేధావులు, వివిధ సంఘాల నాయకులతో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, కడప నగర మేయర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు, వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, సామాజిక సాధికార యాత్ర రీజనల్‌కోఆర్డినేటర్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు ఎల్లారెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సెయింట్ ఆల్ఫోన్స్ లిగోరి కరస్పాండెంట్ ఎంఎం బాషా, ప్రభుత్వ ఖాజీ షఫీ రెహమాన్, ఆర్‌సీఎం చర్చి పాస్టర్ ఆశీర్వాదం, సీఎస్ఐ చర్చి పాస్టర్ శాంతి స్వరూప్, సామాజిక సేవకుడు నారాయణ యాదవ్, చేనేత సంఘం నాయకుడు ప్రభులేటి వెంకటేష్, అడ్వకేట్ ఇమామ్ బాషా తదితరులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేధావులు, తటస్థులు, వివిధ సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన మేలును వివరించారు.


సామాజిక సాధికార బస్సు యాత్రకు హారతులతో మహిళలు, కార్యకర్తల స్వాగతం

బలహీన వర్గాలను చేయిపట్టి నడిపిస్తున్న జగన్

మైదుకూరు : రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం వైపు చేయిపట్టి నడిపిస్తున్నారని డిప్యూటీ సీఎం అంజద్ బాషా అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా సోమవారం స్థానిక కేఎస్‌సీ కన్వెన్షన్‌లో మేధావులు, తటస్థులు, వివిధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల వర్గాలను గత ప్రభుత్వాలన్నీ ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే వారిని ప్రభుత్వంలో భాగస్వామ్యం చేశారని పేర్కొన్నారు. కడప నగర మేయర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లయినా గతంలో దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు సమాజిక న్యాయం జరిగింది అంటే అది జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నేనని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదుగురిని ఉప ముఖ్యమంత్రులుగా చేశారని అన్నారు. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని, తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపిస్తానని, రైతులకు రుణమాఫీ చేస్తానని హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. వైఎస్ జగన్ పాదయాత్ర సందర్భంగా 2019 ఏప్రిల్ వరకు డ్వాక్రా మహిళలు బ్యాంకులకు బాకీ ఉన్న సొమ్మును నాలుగు విడతల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి రాగానే అమలు చేశారని అన్నారు. కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, ఆప్కో డైరెక్టర్ వెంకటేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ గంధార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, శక్తిమిషన్ సభ్యురాలు మూలే సరస్వతమ్మ, అధికార భాషా సంఘం సభ్యుడు తవ్వా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏ ప్రభుత్వం చేయనంత మేలు చేశారు



ముస్లిం మైనారిటీలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ ప్రభుత్వం చేయనంత మేలు చేశారు. సామాజిక న్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగనే. ఆయన ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. మైనారిటీ వర్గాలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 4 శాతం రిజర్వేషన్ ఇస్తే, సీఎం వైఎస్ జగన్ రాజకీయంగా కూడా రిజర్వేషన్ ఇచ్చి ప్రోత్సహించారు.

- షఫీ రెహమాన్, ప్రభుత్వ ఖాజీ, మైదుకూరు

అందరినీ సమానంగా చూస్తున్నారు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధినేతగా ప్రజలందరినీ సమానంగా చూస్తున్నారు. అన్ని వర్గాల వారి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తున్నారు. అందుకు తగిన విధంగా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. పథకాలను బడుగు బలహీన వర్గాల వారికి అందేలా కృషి చేస్తున్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదు. బడుగు బలహీన వర్గాల వారు సమాజంలో సాధికారత సాధించాలంటే సీఎంగా వైఎస్ జగన్ మళ్లీ కావాలి.

- శాంతి స్వరూప్, పాస్టర్, సీఎస్ఐ చర్చి, మైదుకూరు

చంద్రబాబు అవమానిస్తే.. జగన్ అందలమెక్కించారు



ఎస్సీ, ఎస్టీ, బీసీలను చంద్రబాబు అవమానించారు. వైఎస్ జగన్ అందలమెక్కించారు. చంద్రబాబు నాయీబ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తామన్నారు. ఎస్సీలను, మీరు స్నానాలు చేయరు అన్నారు. వైఎస్ జగన్ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన టీటీడీ బోర్డు మెంబర్‌గా నన్ను నియమించారు. ఇంతకంటే ఆదరణ ఏముంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బడుగు బలహీన వర్గాల వారిని గుర్తించి, అన్ని అంశాల్లో ప్రాధాన్యత కల్పించింది జగన్ మాత్రమే.

- యానాదయ్య, టీటీడీ బోర్డు మెంబర్

మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు



గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంతగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీ పదవుల్లో, మంత్రి పదవుల్లో, నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పించారు. పాదయాత్రలో చేనేతల కష్టాలను చూసి అధికారంలోకి వచ్చాక నేతన్న నేస్తం కింద రూ.24వేలు అందిస్తూ ఆదుకుంటున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనసున్న సీఎం కాబట్టే అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

- విజయలక్ష్మి, చైర్‌పర్సన్, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్

పదవుల్లో, ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇచ్చారు



రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పదవుల్లో కానీ, ఉద్యోగాల్లో కానీ తగిన ప్రాధాన్యత ఇచ్చారు. అధికారంలో ఈ వర్గాలకు వైఎస్ జగన్ పెద్దపీట వేశారు. కోవిడ్ సమయంలో కూడా అన్ని వర్గాల వారికి వలంటీర్ల ద్వారా, వైద్యుల ద్వారా సేవలు అందించారు.

- నారాయణ యాదవ్, సామాజిక సేవకుడు

న్యాయవాదులకు భరోసా



న్యాయవాదులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న భరోసా మరువలేనిది. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే న్యాయవాదులకు అందిస్తున్న ఆర్థిక సాయంతో భరోసా ఏర్పడుతుందని కచ్చితంగా చెప్పగలను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ సీఎం అమలు చేయడం లేదు. ఇలాంటి ముఖ్యమంత్రి మళ్లీ అధికారంలోకి రావాలి.

- ఇమామ్ బాషా, అడ్వకేట్

క్లుప్తంగా

సామాజిక సాధికార యాత్రకు తరలిన బలహీన వర్గాలు

బ్రహ్మంగారిమఠం : మైదుకూరులో సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు బ్రహ్మంగారిమఠం మండలం నుంచి రెండు వేలమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు చెందిన వారు పాల్గొన్నారు. ఇందులో అధికంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. మండలంలోని 11 గ్రామ పంచాయతీలనుంచి బడుగు, బలహీన వర్గాలను తరలించడంలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు ముందుకు వచ్చి బడుగు, బలహీన వర్గాలను తరలించారు.

సాధికార యాత్రకు భారీగా కార్యకర్తలు

ఖాజీపేట : సామాజిక సాధికార యాత్రకు ఖాజీపేట మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు మైదుకూరు సభకు తరలి వెళ్లారు. తొలిత ఖాజీపేట నుంచి బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఖాజీపేట నుంచి బైక్‌లు, బస్సులు, సుమోల ద్వారా పెద్ద ఎత్తున సభకు తరలివెళ్లారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శనగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ పట్టణ గౌరవాధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చంటి, ప్రధాన కార్యదర్శి సాల్మన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, నేటి ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమీలమ్మ, గురమ్మ, రమాదేవి, సీతమ్మ, శాంతి, మరియమ్మ, మోహన్, జాకోబ్, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం


నూతన వధూవరులతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రొద్దుటూరు : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సోమవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి కుమార్తె మల్లేశ్వరి, భరత్ కుమార్‌రెడ్డిల వివాహం ఆదివారం జరిగింది. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సోమవారం కల్లూరు గ్రామానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారు నాగార్జున రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ పరిశీలకుడు చొప్పా యల్లారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం


వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నేతలు

ప్రొద్దుటూరు : సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ తెలిపారు. సోమవారం మండలంలోని గోపవరం గ్రామంలోని సచివాలయం-4లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంవటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి సహకారంతో గోపవరం గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. గోపవరం మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గోపవరం పంచాయతీ సర్పంచ్ గద్ద మోష, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, మాజీ సర్పంచ్ దేవీప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్, మార్కెట్ యార్డు డైరెక్టర్ మేరి, నాయకులు కొండన్న, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

ప్రొద్దుటూరు క్రైం : ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు కోరారు. ప్రొద్దుటూరులోని న్యాయవాదులు సోమవారం కోర్టు ప్రాంగణం నుంచి శివాలయం సెంటర్ వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ముడిమేల కొండారెడ్డి, మార్తల సుధాకర్‌రెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, నిర్మలాదేవి, విజయలక్ష్మి, సుబ్రమణ్యం, సీవీ సురేష్, జిలానిబాషా, మల్లేల లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

హర.. హర.. మహాదేవ


కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్ : కార్తీకమాస మొదటి సోమవారం పురస్కరించుకుని పట్టణంలోని పలు శివాలయాల్లో భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రామేశ్వరంలోని శ్రీముక్తి రామలింగేశ్వరాలయంలో తెల్లవారుజామున శ్రీరాముడు ప్రతిష్ఠించి సైకత లింగానికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మ వారికి కుంకుమార్చనలు చేసి ప్రత్యేకంగా పూలు, నిమ్మకాయల దండలతో అలంకరించారు. స్వామివారి ఉత్సవమూర్తిని కాలభైరవ స్వామిగా అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. హనుమత్ లింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు స్వయంగా స్వామికి అభిషేకాలు చేశారు. స్వామివారి మూలవిరాట్‌ను, కాశీ అన్నపూర్ణాదేవిలకు విశేష అలంకరణ చేశారు. అగస్త్యేశ్వరాలయంలో అగస్త్యేశ్వరస్వామికి, రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి మూలవిరాట్‌ను వట్టివేరుతో రూపొందించిన దండలతో అలంకరించారు. అలాగే అమృతేశ్వరస్వామి ఆలయంలో మరకత లింగేశ్వరునికి గంగాజలంతో అభిషేకం చేశారు. అన్ని ఆలయాల్లో తెల్లవారుజాము నుంచి భక్తుల సందడి నెలకొంది.

ఖాజీపేట : పవిత్రమైన కార్తీక మాసంలో తొలి సోమవారం రోజున నాగనాథేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కొంగు బంగారం, కోరిన కోర్కెలు తీర్చే దైవం నాగనాథేశ్వరుడు. సోమవారం రోజున భక్తులు కొండపైకి పెద్ద ఎత్తున భక్తులు వచ్చారు.

బి కోడూరు : మండలంలోని మేకవారిపల్లె గ్రామ సమీపాన గల శ్రీ అఖిలాండకోటి బ్రహ్మానంద ఆశ్రమంలో ఉన్న 108 శివలింగాలను దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు.

హామీలను గాలికొదిలేసే వారికి ఓట్లు వేయొద్దు

- చెప్పినవి, చెప్పనవి కూడా జగన్ ఇచ్చాడు
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను గాలికొదిలేసే చంద్రబాబు లాంటి వారికి ఓట్లు వేసి మీ భవిష్యత్తును దెబ్బ తీసుకోవద్దని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. 2019 ఎన్నికల సందర్భంగా చెప్పిన మేరకు జగన్ అధికారంలోకి వచ్చాక చెప్పిన పథకాలతోపాటు చెప్పని వాటిని కూడా అమలు చేశారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో సోమవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వార్డుకు సంబంధించి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రూ.28,27,48,896 లబ్ధి చేకూరిందని తెలిపారు. అలాగే మన బడి నాడు-నేడు కింద, గడపగడపకు మన ప్రభుత్వం, గ్రామ సచివాలయం నిర్మాణం, రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.2,15,90,000 మంజూరు చేశారన్నారు. గడిచిన కాలంలో ఏ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయలేదన్నారు. వార్డు పరిధిలోని 543 డ్వాక్రా గ్రూపులకు రూ.1.43 కోట్ల రుణ మాఫీ జరిగిందని అన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా మళ్లీ తనకు ఓట్లు వేస్తే కొత్త పథకాలను అమలు చేస్తానని మాయమాటలు చెబుతున్నారన్నారు. మీ భవిష్యత్తు, మీ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించి మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద మాట్లాడారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాషరెడ్డి, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, పీసీఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, సచివాలయ కన్వీనర్లు ఇమ్మారెడ్డి మునిరెడ్డి, కాకరాడ రాజశేఖర్, పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

మున్సిపల్ వైస్ చైర్మన్ ఇంటింటా ప్రచారం

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా 9వ రోజు సోమవారం వార్డులో పర్యటించారు. 12వ వార్డు పరిధిలోని 13వ సచివాలయం పరిధిలో వైస్ చైర్మన్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి


ప్రొద్దుటూరు : విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి

ప్రొద్దుటూరు : విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి తెలిపారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలోని పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో సోమవారం 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం గ్రంథాలయాధికారిణి టి.తిరుపతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గుర్రప్ప, గౌతమ్ హైస్కూల్ డైరెక్టర్, రిటైర్డు ప్రొఫెసర్ టీసీ మునిస్వామి నాయకుడులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, హోమస్‌పేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీవీ రవీంద్రుడు, ఉపాధ్యాయుడు సంజీవరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్, హెల్పర్ నాగలక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. అలాగే హౌసింగ్ బోర్డులోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.భాస్కర్, పి.మోహన్‌రెడ్డి, ముస్కిన్ సాహెబ్ పాల్గొన్నారు.

రాజుపాళెం : రాజుపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో ఎంఈఓ క్రిష్టఫర్, ఇన్‌చార్జి హెచ్ఎం చంద్ర ఓబుళరెడ్డి, గ్రంథాలయ అధికారి ఎస్.ప్రతాపుడు, ఏఎల్ఎం నారాయణ రెడ్డి, పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు, బీడీసీ టంగుంటూరు హుసేనయ్య పాల్గొన్నారు.

అట్లూరు : స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో తహసీల్దారు రవిశంకర్, ఎంఈఓ విలియంరాజు పాల్గొన్నారు.

బద్వేలు (అట్లూరు) : స్థానిక కార్యాలయంలో బీసీ నాయకులు బి.గురుమూర్తి అధ్యక్షతన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగివేమన విశ్వవిద్యాలయం కౌన్సెలింగ్ మెంబర్ కొండపల్లి చిన్నసుబ్బారావు, డాక్టర్ మీనాక్షిరెడ్డి, కౌన్సిలర్ ఉమ, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు గానుగపెంట హనుమంతరావు, మహబూబ్‌బాషా, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జి.వి.సుబ్బారెడ్డి, సత్తార్, కృష్ణవేణి, గ్రంథాలయాధికారిణి లక్ష్మీదేవి, రిటైర్డ్ ఉద్యోగులు దామోదర్‌రాజు, కత్తి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీల ధర్నా


ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

ప్రొద్దుటూరు : అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు వారి సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, పెన్షన్ ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల బాడుగలను పెంచాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 28న విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఆందోళన చేయనున్నట్లు చెప్పారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబర్ 8 నుంచి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు మూసివేసి సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. అనంతరం రూరల్ సీడీపీఓ అరుణకుమారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు రాణి, గీత, సువార్తమ్మ, నాగలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు భైరవప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ధర్నాలో సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నేతలు విజయమ్మ, వినోద, దస్తగిరమ్మ, రేణుకమ్మ, జ్యోతి, రమాదేవి,, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు అభివృద్ధికి సీఎం జగన్ కృషి


బద్వేలు: రామాంజనేయనగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

బద్వేలు(అట్లూరు) : పులివెందుల తరువాత బద్వేలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సీఎం వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషి చేస్తున్నారని బద్వేలు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని రమాంజనేయనగర్ సచివాలయ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం బద్వేలు మున్సిపల్ అధ్యక్షుడు సుధరరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ముందుగా జెండా విష్కరించడంతోపాటు లబ్ధిదారులతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బద్వేలు అభివృద్ధి జరగాలంటే మరోసారి జగన్నే గెలిపించుకుందామని తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త ఇందుకోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జయసుబ్బారెడ్డి, కొండు శేఖర్‌రెడ్డి, యద్దారెడ్డి.అల్లాబకాష్, కౌన్సిలర్ కరీముల్లా, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శింగమల వెంకటేశ్వరు, కౌన్సిలర్ సత్యం, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని చెన్నుపల్లె సచివాలయ పరిధిలో సోమవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, నారాయణయాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, మాజీ సర్పంచ్ ఓబయ్య, ఈఓపీఆర్‌డీ మురారి, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : సంక్షేమం, అభివృద్ధి కొనసాగించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే కావాలని జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చెన్నవరం గ్రామ సచివాలయంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, జాకోబ్, పంగా గురివిరెడ్డి, తిరపతయ్య, రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయన్న, ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి, గోపాల్, సోమయ్యలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : మొదటిసారి దేశంలో వలంటీర్ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేసి విజయవంతం చేసినందుకు, పరిపాలనను ప్రజల ఇంటి ముంగిటకు తెచ్చినందుకు, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పాలన అందిస్తున్నందుకు జగనన్న మళ్లీ సీఎం కావాలని జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దమ్మన్నపల్లె సచివాలయం వద్ద రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు సీయం కావాలి కార్యక్రమం నిర్వహించారు. మండల కోఆప్షన్ మెంబర్ అల్లా, మాజీ సర్పంచ్ బూతప్ప, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్, ఎంపీటీసీ ఇస్మాక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పేదల పక్షపాతి

అట్లూరు : పేదల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పేదల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కుంభగిరి సచివాలయం పరిధిలో నిర్వహించిన ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ జెండా ఆవిష్కరణ, సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్న, సర్పంచ్ గంగమ్మ, సచివాలయ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

బి.కోడూరు : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ దావీదులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ప్రభలవీడు సచివాలయం పరిధిలో సర్పంచ్ జయరామిరెడ్డి అధ్యక్షతన ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర ఏళ్ళ కాలంలో రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజల అభివృద్ధికి తోడ్పడారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిరెడ్డి, ఈఓపీఆర్‌డీ హరిక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.